ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.06.11.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జుబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటు తనానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
2. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జుబ్లీహిల్స్ నియోజకవర్గంలో 15 వేల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.
3. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఒక వర్గం వారిపై జరుగుతున్న దాడులకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశారు.
4. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

----------------------

**కిషన్ రెడ్డి**

జుబిలీ హీల్స్ నియోజక వర్గ వెనకబాటుతనానికి కాంగ్రెసు, BRS పార్టీలు బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జుబ్లీ హిల్స్ నియోజక వర్గానికి సుదీర్ఘకాలం కాంగ్రెసు పార్టీ ప్రాతినిధ్యం వహించిందనీ, గత 12 ఏళ్ళుగా ప్రాతినిధ్యం వహించిన BRS ఈ నియోజక వర్గ వెనకబాటుతనానికి బాధ్యులని పేర్కొన్నారు. కాంగ్రెసు పార్టీ గతంలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, ఆడపిల్ల పెళ్ళికి పెడతానన్న బంగారం, విద్యార్థినులకు స్కూటీలను ఎప్పటికి అమలు చేస్తారో కాంగ్రెసు నాయకులు ప్రకటించాలని

కిషన్ రెడ్డి డిమాండు చేశారు. నగరం నడిబొడ్డున ఉన్నా.. జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలోని పలు బస్తీలలో కనీస మౌలిక వసతులు లేవని ఆయన ఆరోపించారు. రీజనల్ రింగ్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం అవుతాయనీ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు దాదాపు సగం మేర పూర్తయ్యాయని చెప్పిన కిషన్ రెడ్డి, నిర్మాణం కొనసాగుతున్న పలు ప్రాజెక్టుల పురోగతిని వివరించారు.

**-------- బైట్ కిషన్ రెడ్డి ----------**

**MSL**

---------------------------

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 15 వేల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ ను గెలిపించాలని ఎర్రగడ్డలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన... బీఆర్ఎస్ ఏనాడు కూడా రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని విమర్శించారు.

**----- బైట్ తుమ్మల నాగేశ్వరరావు -------**

**(HYD -PTC)**

-------------------------

**ఫిర్యాదు**

హైదరాబాద్ బీఆర్కే భవన్ లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని, ఈరోజు శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కలిశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఒక వర్గం వారిపై దాడులు జరుగుతున్నాయని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు.. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు.

**పీఎస్**

------------------

**భట్టి**

రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో భాగంగా నిన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి తెలుగు ఫిలిం క్లబ్‌లో సినీ రంగ ప్రముఖులు, కార్మిక నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. సినీ పరిశ్రమకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 'మా' అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి స్థలం విషయంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్‌తో మాట్లాడతామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**డెస్క్**

---------------------

**విత్తనోత్పత్తి**

తెలంగాణలో మేలిమి విత్తనాల ఉత్పత్తి కోసం సంస్థాగత వ్యవస్థతో సమగ్ర చట్టం తేవాలని కొత్త విత్తన చట్ట ముసాయిదా రూపకల్పన కమిటీ సిఫార్సు చేసింది. విత్తనోత్పత్తి చేసే రైతుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని, సాంకేతిక శిక్షణ ఇవ్వాలని, విత్తన సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని, సామాజిక విత్తన బ్యాంకులకు ఆర్థిక సాయం అందించాలని సూచించింది. విత్తన సంస్థల నియంత్రణ, పర్యవేక్షణ, వివాదాల పరిష్కార విభాగం ప్రారంభించాలని సూచించింది. దేశంలో మొట్టమొదటిసారిగా విత్తన బిల్లులో పరిహారం చెల్లింపునూ చేర్చాలని పేర్కొంది. కొత్త విత్తన చట్టం-2025 ముసాయిదా రూపకల్పనకు రాష్ట్ర వ్యవసాయ సంచాలకుడు గోపి అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తాజాగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నివేదిక సమర్పించింది.

**డెస్క్**

------------------------

**రవాణాశాఖ**

రాష్ట్రంలో ప్రాణాంతక ప్రమాదాలను కట్టడి చేయడంపై రవాణాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల జరిగిన చేవెళ్ల ఘటన సహా గతంలో జరిగిన ఘోర ప్రమాదాలను విశ్లేషించింది. దిద్దుబాటు చర్యలకు సిద్ధం అవుతోంది. ప్రాణాంతక ప్రమాదాల కట్టడికి త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తోంది. ఇందులో భాగంగా తొలుత ప్రైవేటు బస్సులు, లారీల కారణంగా జరిగే ప్రమాదాల కట్టడికి కార్యాచరణ చేపట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుత నిబంధనల ప్రకారం వాహన ప్రమాదాల్లో డ్రైవర్‌పైనే కేసులు పెడుతున్నారు. ఇక నుంచి వాహన యజమానిపైనా కేసు పెట్టాలని రవాణాశాఖ సూత్రప్రాయంగా  నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

**డెస్క్**

----------------------

**పత్తి కొనుగోళ్లు**

పత్తి కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందవద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ విషయమై ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ,  వచ్చే నెల మార్చి వరకు పత్తి కొనగోళ్ళని CCI కొనసాగిస్తుందనీ చెప్పారు. కొనుగోళ్ళ కోసం తాత్కాలికంగా వెయ్యి మంది పైగా ఉద్యోగులను చేర్చుకునట్లు, అయితే తేమ శాతం తగ్గేలా ఆర్బెట్టుకుని మార్కెట్ కు తీసుకు వెళ్ళాలని రైతులకు విజ్నపతి చేశారు. కాగా 7 క్వింటాల్లా పరిమితి అంశంపై ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఒకటి రెండు రోజుల్లో ఈ విషయమై స్పష్టత ఇస్తామని చెప్పారు.

**MSL**

----------------------

**విచారణ**

వరంగల్ మార్కెట్‌లో ఈనెల 4వ తేదీన పత్తి సంచులు తడిచిన ఘటనపై వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు విచారణకు ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ భాయి సూచనలతో రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ విచారణ నిర్వహించారు.ఈ విచారణలో 7వేల 329 బస్తాల పత్తిలో 59 బస్తాలు మాత్రమే తడిసినట్లు తేలింది. తడిసిన పత్తిని సిబ్బంది సహాయంతో ఆరబెట్టి అదే రోజున కొనుగోలు చేసినట్లు

నిర్ధారించారు. విచారణ నివేదిక ప్రకారం రైతులకు ఎటువంటి ఆర్థిక నష్టం జరగలేదని తేల్చారు. ఈమేరకు రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఇచ్చిన నివేదికను లక్ష్మీబాయి.. మంత్రి తుమ్మలకు సమర్పించారు.

**డెస్క్**

-------------------------

**మున్సిపల్ కార్యాలయంలో ధ్వంసం**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గుర్తు తెలియని దుండగులు ధ్వంసానికి పాల్పడ్డారు. నిన్న రాత్రి మున్సిపల్ ఆఫీస్ తలుపులు పగులగొట్టి కంప్యూటర్లు, రికార్డులు కార్యాలయ సామగ్రిని ధ్వంసం చేశారు. కమీషనర్ ఛాంబర్‌లో ఉన్న కంప్యూటర్‌ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరా ఫుటేజీలను కూడా పోలీసులు పరీక్షిస్తున్నారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

---------------------

**AINPSF**

పాత పింఛను పథకం పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని.. పాలకులు ఎవరైనా భాగస్వామ్య పింఛను పథకం రద్దు చేసి తీరాల్సిందేనని ఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త పెన్షన్ స్కీమ్ రద్దు విషయంలో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ధోరణిపై ఈరోజు జరిగిన ఆన్లైన్ సమావేశంలో వివిధ రాష్ట్రాల అధ్యక్షులతో చర్చించినట్లు వెల్లడించారు.

**PN**

---------------------

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసింది. గడిచిన 24 గంటల్లో జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 5 సెంటి మీటర్లు, నాగర్ కర్నూల్ జిల్లాలో 3 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

పీఎన్

------------------------

**మోంథా నష్టం**

మొంథా తుఫాను కారణంగా చోటుచేసుకున్న వరదలతో గ్రేటర్ వరంగల్ పరిధిలో భారీ నష్టం వాటిల్లింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశాలమేరకు జరిగిన సర్వేలో వరంగల్ నగరంలో 920 కోట్ల రూపాయల పైచిలుకు నష్టం వచ్చిందని అధికారులు అంచనా వేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్ల వారీగా వరదలతో దెబ్బతిన్న రహదారులు, మురుగు కాలువలు, కల్వర్టులు, నీటి సరఫరా పైప్ లైన్లు, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలను, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలో పొందుపరిచారు.

**పీటీసీ వరంగల్**

---------------------------